

'నాన్నా మరేమో' — నసుగుతున్నాడు వాసు.

కాంపోజిషన్ పుస్తకాలు దిద్దుతున్న వాడినల్లా ఒక క్షణం ఆపి—వినుగ్గా చూశాను వాడిని—

ఏదో అడగటానికి భయపడుతున్నట్టుగా వుంది- సూటిగా నావేపు చూడలేకపోతున్నాడు. అప్పుడే చూశాను — మెయిన్ గేటు ప్రక్కనే తారట్లాడుతున్న వాసు స్నేహితుడు శంకరంనీ...ఇంకొక కుర్రవాడినీ—

ఆ కుర్రవాడి మీద ఒక క్షణం నా చూపులు నిలిచినయి. సన్నగా పొడుగ్గా తెల్లగా ఉన్నాడు. తెల్లటి ఖద్దరు పాంటు — కొంచెం మాసినది — పసుపుపచ్చ రంగు టెరీ కాటన్ షర్టు మీద టక్ చేశాడు. వయస్సు పదిహేను సంవత్సరాలు వుండవచ్చు. కళ్ళు అమాయకంగా వున్నయి. నన్ను చూసి కొంచెం పక్కకు తప్పుకున్నాడు.

'అతనే నాన్నా రాజన్' అన్నాడు వాసు నెమ్మదిగా.

పుత్రరత్నం పెద్ద కథేదో చెప్పబోతున్నాడులా వుంది. అందుకే కాంపోజిషన్ పుస్తకాల్ని ప్రక్కకు పెట్టి — 'ఏమిటిరా నీ గొడవ.. చెప్పు' అన్నాను.

ఆ మాటతో ఉత్సాహం పుంజుకుని 'అది కాదు నాన్నా...అతను మద్రాస్ అతను —మద్రాస్‌నుంచి తిరుపతి పోతున్నాడట— ట్రెయిన్‌లో నిద్ర వచ్చేసిందట— లేచేసరికి బెజవాడలో వున్నాట్ట. టి. సి. చూసి ట్రెయిన్ దించేశాట్ట...ఇతనేమో...'.

— నా ముఖంలో భావాలు మారటం చూసి ఆగాడు వాసు.

'మద్రాస్‌నుంచి తిరుపతి పోవాలంటే బెజవాడమీదుగా వెళ్ళాలిటరా పిచ్చి తండ్రీ — వాడెవడో భలే టోకరా యిచ్చాడు నీకు. వాణ్ణి వచ్చినదారినే వెళ్ళమను...పిచ్చి పిచ్చి వేషాలు వేయక!' కాంపోజిషన్ పుస్తకాలు ముందుకు లాక్కున్నాను.

నావేపు అదోలా చూశాడు వాసు. ఏదో ఇంకా చెబుదామనుకున్నాడు — అయినా లాభంలేదనుకున్నాడో ఏమో — సరాసరి వంటింట్లోకి దారితీసి వాళ్ళమ్మతో చెబుతున్నాడు —

ఇక్కడే [illegible] — పార్వతికి వాడంటే ప్రాణం.

లోపల్నుంచి మాటలు వినబడుతున్నాయి.

"ఏం నాన్న [illegible] నాయనా [illegible]

నెప్పుడూ అంతే—ఆయనలో ఏ కోశానయినా దయాదాక్షిణ్యం వుంటేనా... ఆ కుర్రవాడ్ని లోపలకు పిలు — వీళ్ళాడు భోంచేశాడో ఏమో—'

మా ఆవిడ మాటలకన్నా ముందుగా బయటకు దూసుకువచ్చాడు వాసు — నావేపోసారి నిర్లక్ష్యంగా చూసి—మరుక్షణంలో శంకరంతోనూ — సదరు మద్రాస్ తంబితోనూ నా ముందు ప్రత్యక్షమయాడు—

ఇంతలో పార్వతికూడా రంగంమీదకు వచ్చింది.

'మీ నాన్న పేరేమిటి బాబూ!' అడిగింది పార్వతి.

రాజన్ కళ్ళు తుడుచుకున్నాడు. ఏమీ జవాబు చెప్పలేదు.

'రాజన్‌కి తెలుగు రాదమ్మా......' అని వాళ్ళమ్మతో అని 'రాజన్ యువర్ ఫాదర్ నేమ్ ఈజ్ వాట్' అన్నాడు ఇంగ్లీషు మాష్టారునయిన నా పుత్ర రత్నం, తన రెండో ఫారం తెలివి తేటల్ని పురస్కరించుకొని—

రాజన్ అర్థం చేసుకున్నట్టుగా తల ఊపి 'నరసింహన్' అన్నాడు.

'ఎంత బాధ పడుతున్నాడో యేమోనే అమ్మా మనం ఇవన్నీ అడిగితే!' అంటున్నాడు వాసు.

నాకు చిర్రెత్తుకొచ్చింది. తెలుగులోనే గబ గబా అనేశాను—'ఒరే రాజన్—అసలు నువ్వు ఇంట్లోంచి ఎందుకు బయల్దేరావ్? బయల్దేరిన వాడివి రైల్లో ఎందుకు నిద్ర పోయావ్? నిద్రపోయిన వాడివి బెజవాడలోనే ఎందుకు నిద్ర లేచావ్? అసలు మద్రాసునుంచి తిరుపతి పోయే రైలు బెజవాడ మీదుగా ఎప్పట్నించి వెడుతున్నది? అసలు నువ్వు చెప్పేది అంతా నిజమేనా—అబద్ధమా—ఇంతకీ మీ నాన్నెవరు? ఏం చేస్తుంటాడు? నిన్నొక్కడ్ని ఎందుకు పంపించాడు—అసలు యింట్లో చెప్పి బయల్దేరావా? దొంగతనంగా పరారయావా — చెప్పు!'

నా భీకరాకారం చూసి రాజన్ ఒక్కసారిగా ఏడ్చేశాడు. శంకరం రాజన్ భుజం మీద చేయి వేశాడు. వాసు 'డు నాట్ వీప్ రాజన్' అంటున్నాడు. అప్పుడే చూశాను— రాజన్ చేతిన వున్న 'టిటోని' ఆటోమేటిక్ ...ని.

టిటోని

'ఎందుకండీ పిల్లవాడ్ని అదరగొడతారు, అసలే వాడు తప్పిపోయి ఏడుస్తుంటే — మీకేమన్నా 'యిది' ఉందా'—పార్వతి తన నోరును విప్పింది.

కాంపొజిషన్ పుస్తకాలు ముందుకు లాక్కున్నాను, పార్వతి నోసారి క్రీగంట చూసి.

వాసు చెబుతున్నాడు—'స్టేషన్ దగ్గర ఏడుస్తూ ఉంటే స్కూల్నుంచి వస్తూ నేనూ, శంకరం ఇతన్ని పలకరించామే అమ్మా—ఇతను అన్నీ చెప్పాడు. వాళ్ళ నాన రాజన్ తిరుపతికి వెడతానంటే యిరవై రూపాయలు యిచ్చి పంపించాడుట రాజన్ ఏమో...' తరవాత ఏమయిందో తెలీని వాసు రాజన్‌వేపు తిరిగి 'కదూ రాజన్' అన్నాడు.

రాజన్ ఒకసారి పార్వతివేపు, వాసు, శంకరాలవేపు ఆప్యాయంగా చూశాడు నా వేపు అదో రకంగా చూసి తమిళంలోనే మొదలు పెట్టాడు. నాకు ప్రతి మాటా అర్థం కాకపోయినా — విషయం మాత్రం అర్థం అయింది.

తిరుపతి రైలు ఎక్కబోయి—కలకత్తా రైలు ఎక్కాడుట — బెజవాడలో దింపేశారుట—తన దగ్గర వున్న మిగిలిన డబ్బులు టి. సి. ఉంచేసుకున్నాడుట—ఫైన్ అని చెప్పి. తాను, అడుక్కు తినేవాడిని కానని— పెద్ద కుటుంబంలో నుంచే వచ్చానని, వాళ్ళ నాన్న సినిమాల్లో అసిస్టెంటు డైరెక్టర్ అని—ఇంకా చాలా చెప్పాడు. ఒక పదిహేను రూపాయలు యిస్తే తాను మళ్ళీ మద్రాసు వెళ్ళిపోతానని సహాయం చేయమని అడిగాడు.

అతన్ని నాలుగూ దులిపేద్దా మనుకుంటున్నంతలో పార్వతి అన్నది—'సరే రాజన్ నీకు రైలు ఛార్జీలు యిచ్చి పంపిస్తాంలే గాభరా పడకు—కానీ ఈ రాత్రికి యిక్కడే ఉండు. రేపు రాత్రికి వెడుదువు గానిలే — ఇప్పటికే అనవసరంగా ఎంత హైరాన పడ్డావో!'

నేను తల ఎత్తే లోపల వాసు రాజన్‌ని తీసుకు వెళ్ళాడు.

నాకెందుకో రాజన్ చెప్పిన కథ నమ్మబుద్ధవలేదు — రోజూ యింటి నుంచి స్కూలుకి వెళ్ళేలోపల ఎంతో మంది ఏవేవో కథలు చెబుతుంటారు. అడుక్కు తినటంలో అదో అందమైన పద్ధతి మరి స్వతంత్ర భారతదేశంలో, ఈ ప్రజాస్వామ్య పరిపాలనలో ముష్టివాళ్ళు ఎక్కువ. ముష్టెత్తటం సగటు భారతీయుని జన్మహక్కు. దీన్నెవరూ కాదనలేరు మరి—ఈ రాజన్‌కి పదిహేను రూపాయలు అనవసరంగా ఇచ్చేబదులు—ఏ పూర్ బాయిస్ ఫండుకో డొనేట్ చేస్తే నా పేరుతో నాలుగు క్లాసు పుస్తకాలైనా కొనుక్కుంటారు.

నా ఆలోచనలకు బ్రేక్ వేస్తూ పార్వతి అంది 'ఏమండీ పసి కుర్రవాడు పాపం — రేపు ఒక్కడ్నీ పంపిస్తే మద్రాస్‌లోనే దిగుతాడని నమ్మకం లేదు—పైగా ప్రతి వాడూ దొంగవెధవలే ఈ కాలంలో ... అందుకని ... వాళ్ళనాన్న మద్రాస్‌కి ఒక టెలిగ్రాం యివ్వండి ఆయనే వచ్చి తీసుకుపోతాడు.'

'మధ్యలో యిదో తద్దినం ఎందుకు పార్వతీ... ఈ పూట కెట్లాగో పిల్లాడు కనుక — కాస్త తిండిపెట్టి బయటికి పొమ్మను— వాడి సంగతి మనకెందుకు'

పార్వతి గుర్రుగా చూసింది నన్ను — 'అదే మన పిల్లవాడిలా తప్పిపోతే ... మన మెంత గాభరాపడిపోతామండీ — మీ కేం ఏమాత్రం...'

కుర్చీలో నుంచి సర్రున లేచాను 'ఊం!

రసరాగముల మూట

ఎలమావి గుబురులో
మధుగీతి పలికేటి
కోయిలా............
నీ పాట రసరాగముల మూట—ఎల!!
తేట తేనియల మించి
రాగ సుధనూ పూసి
గళమెత్తి పాడేటి
కోయిలా............
నీ పాట రసరాగముల మూట—ఎల!!
లేత చివురుల తినెదు
నీదు కంటమ్మందు
కోటి వీణియల మ్రోత
కోయిలా............
నీ పాట రసరాగముల మూట—ఎల!!
అమృతంపు పలుకులతో
మా హృది వీణియ మీటు
కోయిలా..........
నీ పాట రసరాగముల మూట—ఎల!

—రఘు & రూప

సరే అడ్రసిమ్మను... టెలిగ్రాం యిస్తాను!' ఒకరోజు భోజనం పెడితే సరిపోతుంది. వాళ్ళెవరన్నా వచ్చి వాడ్ని తీసుకుపోతాడు. సదిహేనూ యివ్వక్కరలేదు — పరకా యివ్వక్కర్లేదు.

రాజన్ తలమీద స్నానం చేసినట్టున్నాడు; తల తుడుచుకుంటూ వచ్చి అడ్రస్ చెప్పాడు.

పోస్టాఫీస్‌కి వెళ్ళి — మీవాడు మా దగ్గరున్నాడు—వెంటనే వచ్చి తీసుకెళ్ళండి —అని టెలిగ్రాం యిచ్చాను.

'ఏం ఇవాళ బంగాళదుంప వేపుడు కేశవ్ — మీ పుట్టింటి వాళ్ళెవరైనా వస్తున్నారా!'

అన్నాను హాస్యపడుతూ—

'ఆఁ! మరే—మీరు తెచ్చివడేసే ఆస్తి అంతా మూలుగుతున్నదని— తింటానికి మా పుట్టింటి వాళ్ళని రమ్మంటే వచ్చారు!' పరి కొంచెం వడ్డించింది మా ఆవిడ.

'అది కాదు నాన్నా! రాజన్‌కి బంగాళా దుంప వేపుడు యిష్టంట!' అన్నాడు వాసు.

పార్వతి రెండవసారి వేసిన కూరని కూడా, స్వాహాచేసి నావేపు అదోలా చూస్తున్నాడు.

వాడికి బయట వరండాలో పక్క వేయమన్నా వినకుండా, పార్వతి మాతో

టి టో నీ

పాటే ప్రక్క వేసింది.

నిజం చెప్పద్దూ. నాకు మాత్రం నిద్ర పట్టలేదు—వాడా రాత్రి ఏ సామాను బయటకు చేరవేస్తాడో అన్న అనుమానంతో కళ్ళు తెరుచుకుని మరీ పడుకున్నాను.

నేననుకున్నట్టుగానే, అంతా సద్దుమణి గిన తర్వాత, రాజన్ నెమ్మదిగా లేచాడు అడుగులో అడుగువేసుకుంటూ. కిటికీ దాకా వెళ్ళి బయటకు చూస్తూ నుంచు న్నాడు. ఒక పావుగంట అయినా మనిషి కదల్లేదు. ఏం చేస్తాడా అని అలాగే చూస్తున్నాను నేను.

'రాజన్! నిద్రపట్టలేదా!' వాసు కూడా మేలుకునే వున్నట్టున్నాడు—అడిగాడు.

రాజన్ కొంచెం గాభరా పడ్డాడు. 'ఉహూఁ! ఉహూఁ!' అంటూ తన ప్రక్క మీదకు వెళ్ళి పడుకున్నాడు—

దొంగతనం చేయబోయే రాజన్‌ని రెడ్ హేండెడ్‌గా పట్టుకునే అవకాశాన్ని పోగొట్టిన వాసుని మనస్సులోనే విసు క్కున్నాను.

నిద్రపోకుండా అలాగే పడుకున్నాను.

ఎప్పుడు కన్నంటిందో ఏమో — చటుక్కున ఏదో శబ్దమయి మెళకువ వచ్చింది. 'ఏం రాజన్ — నిద్రపట్టలా!' అడుగు



తున్నది పార్వతి.

'ఉహూఁ!' మంచినీళ్ళు తాగుతున్నాడు రాజన్.

'దాహమయిందా — నన్ను లేపక పోయావా!' అంటూనే అటు తిరిగి నిద్రా దేవి ఒడిలో ఒరిగిపోయింది పార్వతి.

ఆ చీకటిలో రాజన్ చేతి టైంపీస్ వాచ్ రేడియం డయల్ వల్ల తళతళా మెరు స్తున్నది. రాజన్ నిజంగానే అసిస్టెంట్ డైరెక్టర్ కొడుకేమో — లేకపోతే అంత ఖరీదైన గడియారం ఎలా పెట్టుకుంటాడు. పదేళ్ళ సర్వీసున్న నేనే గడియారం కొనుక్కోలేక పోయాను — ఎప్పుడు నిద్ర పట్టిందో తెలీలేదు.

మర్నాడు మద్రాస్‌నించి ఎవరూ రాలేదు—చీకటి పడింది— తెల్లవారింది— కాని ఎవరూ రాలేదు.

రాజన్‌ని నిలదీసి అడిగాను 'ఏరా రాజన్—ఏడి మీనాన్న?'

రాజన్ ఏమీ మాట్లాడలేదు.

'దొంగవెధవా! మా ఆవిడ తెలివితేటల వల్ల కొత్త అల్లుడులాగా ఈ రెండు రోజులూ సేవలు చేయించుకొని—కడుపు నిండా తిన్నావు—యికనడు — బయటికి,' పార్వతి అప్పుడే వస్తూ అన్నది 'అసలు మీరు టెలిగ్రాం యిచ్చారా—డబ్బు ఖర్చని ఊరుకున్నారా! అది చెప్పండి' నిలదీసింది.

విన్న వచ్చినవాడు — విక్కవయాడు పార్వతికి—కోపంగా అన్నాను — 'వాడిచ్చిన అడ్రసు కరక్టు చస్తేకదా టెలిగ్రాం అందటానికి — ఏ సినిమా డైరక్టరీలో చూసి అడ్రసిచ్చాడో దొంగవెధవ'

పార్వతి నావేపు కోపంగా చూసింది.

వాసు 'నన్నెప్పుడూ యింతే' అన్న పోజులో వున్నాడు.

రాజన్ తాపీగా తన చేతికున్న వాచీని తుడుచుకుంటున్నాడు. వాడికి తెలుగు పూర్తిగా అర్థంకాక పోవటంవల్ల — మా బాధ వాడికి తెలిసినట్టులేదు మరి.

'ఒరే రాజన్ — నువ్వింక ఒక క్షణం యింట్లో వున్నావంటే బాగుండదు—గెటవుట్!' పెద్దగా అరచి—పార్వతిని హెచ్చరించి మరీ—స్కూలుకి వెళ్ళాను.

స్కూల్లో పని హడావిడి వల్ల ఇంటికి వచ్చేసరికి ఆలస్యమయింది—

వస్తూనే రాజన్ కోసం చూశాను. కన

పడలేదు. పార్వతిని అడిగాను:

'ఎందుకని?' అన్నది నిర్లక్ష్యంగా.

'ఎందుకేమిటి నీ మొఖం— మూర్ఖుడో జాణో నా సంపాదన తిన్నాడు—ఆమాత్రం అడిగే హక్కు లేదా నాకు!' అన్నాను.

'వెళ్ళాడు — మద్రాస్‌కి ఈ సాయంత్రమే!'

'మరి డబ్బులు?

మా ఆవిడ నా వేపు సూటిగా చూసింది.

'నేనే ఇచ్చాను!' అన్నది దృఢంగా.

కోపాన్ని తమాయించుకున్నాను. 'అది కాదు పార్వతీ — డబ్బు గురించి కాదు నా బాధ— అటువంటి వాళ్ళంతా దొంగ వెధవలు. మనం వాళ్ళ కథలన్నీ నమ్మి డబ్బిస్తే — వాళ్ళు పని చెయ్యరు ఊరికంగానే డబ్బు సంపాయించటం అలవాటు చేసుకుంటారు. అటువంటి వాళ్ళే ప్రస్తుతం మన దేశంలో ఎక్కువ. దేశ ప్రగతి ఆగిపోవటానికి సగం కారణం ఈ బద్ధకస్తులే.'

నా మాటలు వినటం ఇష్టం లేక కాబోలు—కాలుతున్న పోపు గింజలో నీళ్ళు చలి 'బుస్సు' మనిపించింది పార్వతి.

సణుక్కుంటూ లోపలికి వచ్చాను. కాంపోజిషన్ పుస్తకాల ప్రక్కనే తళతళా మెరుస్తూ—టిటోనీ ఆటోమేటిక్ వాచ్— ఈ మూడు రోజులూ రాజన్ చేతిని అలంకరించిన గడియారం కనబడింది.

నెమ్మదిగా చేతోకి అందుకున్నాను. తేరిపార చూశాను. తళ తళా మెరుస్తున్నది. ఖరీదు మూడు వందల రూపాయలనితెలుసు. పాపం! రాజన్ గడియారం మరచిపోయినట్టున్నాడు.

చటుక్కున టైము చూశాను— తొమ్మిది గంటలయింది.

రాజన్ ఎక్కిన రైలు బెజవాడ దాటి చాలాదూరం వెళ్ళి వుంటుంది.

ఆలోచించాను. రాజన్ గురించే ఆలోచించాను. నేనే అతన్ని తప్పుగా అర్థం చేసుకున్నానేమో—రాజన్ దొంగ కాదు—అతను చెప్పిన కథ నిజమే అవవచ్చు—రాజన్ దొంగ అయితే చేతికి దొరికినవన్నీ మూటగట్టుకు పోయేవాడు. మనిషిలో కూడా సంస్కారం ఉంది. అతను దొంగ అనటానికెందుకో నాకు మనస్కరించటం లేదు. పాపం — అంత ఖరీదు గల గడియారం మరచిపోయాడు.

లుంగీలుకును జేబురుమాళ్లకును

PALAYAKAT CO. PVT. LTD. MADRAS

REGD. TRADE MARK

80s x 80s

మదరాసు పేరయకాట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

31, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1

మాయొక్క శంఖు మార్కు

దురదని తరమండి!

FDSADL 1274TE

అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

ఎక్సీమా • తామర • గజ్జి

వీటిని సురక్షితంగా, శీఘ్రంగా, చక్కగా పోగొడుతుంది.

ఇది అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి!



మెరుపులా గుర్తుకు వచ్చింది రాజన్ అడన్. రాజన్ అడన్‌కి పోస్టులో పంపిస్తే!

దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన ఆరు కథలు

1. అమ్మా, ఆకలేస్తోందే!
2. ఎదురీత
3. పాలు
4. మనోవ్యాధికి మందు
5. మాయమనసులు
6. వాన కురుస్తే!

టిటోని

మూడు వందల రూపాయల ఖరీదైన గడియారం మళ్ళీ దొరికితే ఎంతో సంతోపిస్తారు. పంపించాలి.

ఆలోచనలతో ఆ రోజు రాత్రి నిద్ర పట్టలేదు.

తెల్లవారిన తర్వాత లేస్తూనే—పక్కనే ఉన్న పెన్సిల్‌తో గోడమీద మూట యెనభై రూపాయలు అవి వ్రాశాను. అది నా నెల జీతం.

* * *

స్టాఫ్ రూంలో కూర్చుని ఉన్న నన్ను సైన్సు మాస్టారు సుబ్రహ్మణ్యంగారు పలకరించారు.

'ఏమిటి శర్మగారూ, గడియారం కొత్తగా కొన్నారా' అంటూ—

ఒక్క క్షణం ఆయన వేపు చూశాను. కొంచెం గాభరాగా ఉన్నట్టు కనిపించారు.

'అవునండీ నా మేనమామ విశాఖపట్నం నుంచి వస్తుంటే తెప్పించాను. ఏదైనా అక్కడ గడియారాలు చవుకేనండీ—మొత్తం మూడొందలు అయింది!' అన్నాను — నా 'టిటోని' అనే కొత్త గడియారాన్ని చూసుకుంటూ.

'టిటోని చాలా మంచి గడియారమండీ. నా వాచ్ కూడా అదే — కానీ మొన్న ఒక క్కుర పడవ...' అంటూనే వెనక వున్న ఆ స్టాప్‌ని పక్కకు తొలగించారు సుబ్రహ్మణ్యం గారు.

దానిమీద పి. సుబ్రహ్మణ్యం అని అందమైన అక్షరాలతో చెక్కి వుంది. ●

దీపావళి కథల బాలెట్ పత్రం

దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన ఆరు కథలలో నాకు ఉత్తమమని తోచిన వరుసలో ఆరు కథలు:

మొదటి కథ	
రెండవ కథ	
మూడవ కథ	
నాలుగవ కథ	
అయిదవ కథ	
ఆరవ కథ	

పంపినవారి పూర్తిపేరు: ....

చిరునామా: ....

....

....